నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023 | KAMAREDDY | పేజీలు PAGES : 12



జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్యే జాజాల సురేందర్

## స్వరాష్ట్రంలోనే గ్రామాల అభివృద్ధి

- సీఎం కేసీఆర్ సహకారంతోనే పుష్కలంగా నిధులు
- మన రాష్ట్రంలోనే సంక్షేమ పథకాల అమలు
- ఓట్ల కోసం అబద్ధాలు ఆడేవారిని నమ్మొద్దు
- సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి
- నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- కామారెడ్డి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణ పనులకు భూమిపూజ

వివరాలు 8లో

## ఆర్మీ జవాన్‌కు కన్నీటి వీడ్కోలు..

- సైనిక లాంఛనాలతో గంగాప్రసాద్ అంత్యక్రియలు పూర్తి
- కన్నీరు పెట్టించిన భార్య శిరీష, తల్లిదండ్రుల రోదనలు
- నివాళులర్పించిన కలెక్టర్, సీపీ, ప్రజాప్రతినిధులు,నాయకులు

-IVలో..



గంగాప్రసాద్ మృతదేహాన్ని తీసుకొస్తున్న ఆర్మీ జవాన్లు

**మత్స్యకారుల** జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతున్నది. భారీ వర్షాలతో తటాకాలు నిండుకుండల్లా ఉండడంతో మత్స్య సంపదను భారీగా పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తూ చేయూతనిస్తున్నది. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి గాను ఇప్పటికే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో చేప పిల్లల పంపిణీ ప్రారంభమైంది. 2023-24 సంవత్సరానికి గాను నిజామాబాద్ జిల్లాలోని 1018 చెరువుల్లో 4కోట్ల 72లక్షల చేప పిల్లలను వదిలేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. కామారెడ్డి జిల్లాలో 697 చెరువుల్లో 2కోట్ల 78లక్షల 60వేల చేప పిల్లలను వదిలేందుకు నిర్ణయించారు. ప్రభుత్వం చేపట్టిన బృహత్తర పథకంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయి. మరోవైపు రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తున్నది.

–నిజామాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 3లో

- నిజామాబాద్‌లో 1018 చెరువులు గుర్తింపు
- 4 కోట్ల 72లక్షల చేప పిల్లల విడుదలకు చర్యలు
- కామారెడ్డిలో 2కోట్ల 78లక్షల చేప పిల్లల టార్గెట్
- రొయ్యల పెంపకానికీ ప్రోత్సాహం
- సర్కారు ప్రోత్సాహంపై మత్స్యకారుల ఆనందం

# జలశయాల్లో మత్స్యసిరి

జోరుగా చేప పిల్లల విడుదల





జగదాంబ తండాలో మాట్లాడుతున్న విప్ గంప గోవర్ధన్

## ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- బీబీపేట్, రామారెడ్డి మండలాల్లో పర్యటన
- పలు గ్రామాల్లో రూ.48.61 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

వివరాలు 8లో

## కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- లింగంపేట్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వివరాలు 8 లో...



మోతె గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్